ఆదిలాబాద్ వార్త
ఆదిలాబాద్, మంచిర్యాల, ఆసిఫాబాద్, నిర్మల్,
మంగళవారం 8 ఆగష్టు 2023 8 పేజీలు



## మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్‌ను విజయవంతం చేయాలి




జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి

*నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త*

నిర్మల్ జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో సోమ వారం రోజు మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్‌పై జిల్లా టాస్క్‌ఫోర్స్ కమిటి సమావేశం నిర్వహించారు.

2 లో..

## ప్రజల సమస్యల పరిష్కారానికి... కృషి

జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మోతిలాల్



*మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త*

ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమం ద్వారా కృషి చేయడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) మోతిలాల్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా శాఖల కార్యాలయాల భవన సమావేశ మందిరంలో అర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కన్నెపల్లి మండలం చింతపూడి, లింగాల గ్రామానికి చెందిన చీపెల్లి సంగీత తన తల్లి, తండ్రి పేరిట చింతపూడి గ్రామ శివారులో ఉన్న భూమిని తమ పేరిట మార్పు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. చెన్నూర్ మండలం కొమ్మెర గ్రామానికి చెందిన మంత్రి స్వరూపారాణి, వేమనపల్లి మండలం నీల్వాయి గ్రామానికి చెందిన జాడి కళావతి, నస్పూర్ .....

2లో...



వివరాలు 2 లో..

## సంక్షేమాభివృద్ధి పథకాల లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించాలి



*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త*

ప్రభుత్వ సంక్షేమాభివృద్ధి పథకాల లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించే విధంగా అధికారులు కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. సోమవారం వివిధ శాఖల కార్యదర్శులు, ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులతో రాష్ట్రంలో కొనసాగుతున్న సంక్షేమ పథకాలైన తెలంగాణకు మరితహారం, గృహలక్ష్మీ, ఇండ్ల పట్టాల పంపిణీ, జివో.59, నోటరైజ్డ్ భూముల క్రమబద్దీకరణ, బిసి. కులవృత్తులు, మైనారిటీలకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం, గొర్రెల పంపిణీ, దళిత బంధు తదితర పథకాల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ తెలంగాణకు ...

## బాధితులకు... అండగా

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త :*

శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదుల పై వెంటనే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పి కె. సురేస్‌కుమార్ ఐపీఎస్ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజావాణి సందర్బంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వివిధ సమస్యలపై బాధితుల నుండి వచ్చిన ఆర్జీలను జిల్లా ఎస్పి స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ప్రజా వాణిలో బాధితుల నుండి వచ్చిన ఫిర్యాదులపై ఆయా పోలీస్ స్టేషన్‌ల అధికారులతో మాట్లాడుతూ పోలీసు పరిధిలోని ప్రతీ అంశాన్ని.....

ఫిర్యాదును స్వీకరిస్తున్న ఎస్పి సురేష్ కుమార్



వివరాలు 2 లో..






# ప్రజల సమస్యల పరిష్కారాని కృషి

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త

**మొదటి పేజి తరువాయి :** నస్పూర్‌లో గల సమీకృత జిల్లా శాఖల కార్యాలయాల భవన సమావేశ మందిరంలో అర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కన్నెపల్లి మండలం చింతపూడి, లింగాల గ్రామానికి చెందిన చీపెల్లి సంగీత తన తల్లి, తండ్రి పేరిట చింతపూడి గ్రామ శివారులో ఉన్న భూమిని తమ పేరిట మార్పు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. చెన్నూర్ మండలం కొమ్మెర గ్రామానికి చెందిన మంత్రి స్వరూపారాణి, వేమనపల్లి మండలం నీల్వాయి గ్రామానికి చెందిన జాడి కళావతి, నస్పూర్ మండలం శ్రీరాంపూర్ కాలనీకి చెందిన బొమ్మకంటి వజ్ర, మందమర్రి పట్టణం 2వ జోన్‌కు చెందిన ఏల్పుల కవిత తాము గత 16 సంవత్సరాలుగా ఏఎన్ఎంగా పనిచేస్తున్నానని, తన సర్వీస్‌ను క్రమబద్ధీకరించాలని కోరుతూ వేరువేరుగా అర్జీలు సమర్పించారు. వేమనపల్లి మండలం రాచర్ల గ్రామానికి చెందిన కొండ్ర శంకరయ్య, ఎల్లక్క వారి అయినా కొండ్ర ఎర్ర మల్లయ్య సుంకరి పని చేసూనత మృతి చెందారని, అట్టి పనిని ఆయన కుమారులైన ముగ్గురు సంవత్సరానికి ఒకరు చొప్పున చేస్తూ వేతనం పొందే వారిని, జీతాలు ఆన్‌లైన్ అయినప్పటి నుండి ఒకరి పేరు మీదనే జమ అవుతున్నాయని, ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి




మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన మచ్చ కనకలక్ష్మి తమకు అంకుశం గ్రామ శివారులో ఉన్న భూమిలో ఏండ్లుగా సాగు చేసుకుంటు న్నామని, ఈ సంవత్సరం పత్తి పంట సాగు చేసేందుకు విత్తనాలు నాటగా ఇట్టి భూమిలో అటవీ అధికారులు మొక్కలు నాటారని, ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. నస్పూర్ మండల కేంద్రంలోని సుభాష్‌నగర్ ప్రాంతానికి చెందిన మాడుగుల కిష్టయ్య తాను ప్రైవేట్ కారు డ్రైవర్‌గా పని చేస్తున్నానని, దళితుడు అయిన తనకు దళిత బంధు పథకం అవకాశం కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మందమర్రి మండలం చిర్రకుంట గ్రామానికి చెందిన దుర్గం రాజయ్య తమ తాతల నుండి సారంగపల్లి గ్రామ శివారులో ఉన్న భూమిని సాగు చేసుకుంటూ జీవిస్తున్నమని, ఒక వ్యక్తి ధరణి పోర్టల్లో తపునఓపడు ఆధారాలతో తమ పేరిట మా భూమిని మార్పు చేసు కున్నారని, ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు సమర్పించారు. హాజీపూర్ మండలం సబ్బె పల్లి గ్రామానికి చెందిన జుమ్మిడి బానయ్య తాను కష్టపడి సంపా దించుకున్న సొమ్ము, భూమిని నాకు చెందకుండా, నా పోషణ పట్టించుకోకుండా నన్ను, నా చిన్న కుమారుడిని ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఈ విషయంలో తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. భీమిని మండల కేంద్రానికి చెందిన కొత్తపల్లి లక్ష్మీ నారాయణ తమ తాతల నుండి వారసత్వంగా వస్తున్న భూమిని సాగు చేసుకుంటూ జీవిస్తు న్నామని, ఇట్టి భూమి సంబంధిత రైతు బంధు వర్తింప జేయాలని కోరుతూ దరఖాస్తు అంద జేశారు. మంచిర్యాల పట్టణానికి చెందిన గుడిపాటి సంతోష్ రెడ్డి తన తండ్రి నుండి వారసత్వంగా వచ్చిన భూమిలో నుండి టేకుమట్ల ట్యాంక్ కెనాల్ కోసం కొంత భూమిని ప్రభుత్వం వారు తీసుకున్నారని, కోల్పోయిన భూమి వివరాలను ధరణి పోర్టల్లో నమోదు చేసి పట్టా పాస్‌పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తు సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# సంక్షేమాభివృద్ధి పథకాల లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించాలి

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

**మొదటి పేజి తరువాయి :** ప్రతి జిల్లాకు కేటాయించిన లక్ష్యం ప్రకారం మొక్కలు నాటేందుకు స్థలాలు గుర్తింపు, గుంతల తవ్వకం పనులను చేపట్టాలని తెలిపారు. నీటిపారుదల శాఖ పరిధిలోని భూములలో ఏర్పాటు చేస్తున్న సంపద వనాలలో లక్ష్యం మేరకు మొక్కలు నాటే ప్రక్రియ 2 వారాల్లో పూర్తి చేయాలని, జిల్లాలో హరితహారం క్రింద మొక్కలు నాటడంతో పాటు సంరక్షణకు చర్యలు తీసుకోవాలని, నాటిన ప్రతి మొక్కకు జియో ట్యాగింగ్ చేయాలని తెలిపారు. గొర్రెల పంపిణీ పథకంలో ప్రతి జిల్లాకు గొర్రెల యూనిట్ల పంపిణీ లక్ష్యాన్ని నిర్ధేశించడం జరుగుతుందని, గొర్రెల యూనిట్ల కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేసి లబ్దిదారులకు పంపిణీ చేయాలని, గొర్రెల యూనిట్ల కొనుగోలు బృందంలో జిల్లా స్థాయి అఇకారి తప్పనిసరిగా ఉండాలని, జిల్లాలో స్థానిక ప్రజా ప్రతినిధులచే గొర్రెల యూనిట్లను పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని, ఈ నేపథ్యంలో ప్రసార, సామాజిక మాధ్యమాలలో విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. వెనుకబడిన తరగతుల కులవృత్తుల వారికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం క్రింద మొదటి విడతలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 300 మంది లబ్దిదారులకు అందిచండం జరుగుతుందని, ఈ మేరకు సంబంధించిన నిధులు విడుదల చేయడం జరిగిందని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఎంపిక చేసిన లబ్ధిదారులకు స్థానిక శాసనసభ్యులతో ఈ నెల 10వ తేదీ లోగా చెక్కుల పంపిణీ ప్రక్రియ పూర్తి చేయాలని, మైనారిటీల సంక్షేమం క్రింద లక్ష రూపాయల ఆర్థిక సహాయం పథకంలో భాగంగా జనాభా ప్రాతిపదికన జిల్లాలకు లక్ష్యాలు నిర్ధేశించడం జరిగిందని, లక్ష్యాలు సాధించేందుకు అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి ప్రొసిడింగ్స్ జారీ చేయాలని, అనంతరం నిధులు మంజూరు అవుతాయని, చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించవచ్చని తెలిపారు. గృహలక్ష్మీ పథకం క్రింద జిల్లాలో తహసిల్దార్ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం, కలెక్టరేట్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి ఈ నెల 10వ తేదీ వరకు ప్రజల నుంచి దరఖాస్తు స్వీకరించాలని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి గృహలక్ష్మీ క్రింద 3వేల ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేసిందని, ఇప్పటి వరకు జిల్లాలో ఇండ్ల కోసం వచ్చిన దరఖాస్తులను, ఈ నెల 10వ తేదీ వరకు వచ్చే దరఖాస్తుల జాబితా రూపొందించి ఈ నెల 20వ తేదీ నాటికి క్షేత్రస్థాయి విచారణ పూర్తి చేయాలని, జిల్లా ఇంచార్జి మంత్రిచే లబ్దిదారుల జాబితా ఆమోదింపజేసుకొని 25వ తేదీ నాటికి గృహలక్ష్మీ



ఇండ్ల మంజూరు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. 2వ విడతలో ప్రతి అసెంబ్లీ నియోజక వర్గానికి 1వేయి 100 మంది లబ్దిదారులకు దళిత బంధు పథకం అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఆయా జిల్లాలో స్థానిక శాసనసభ్యుల సమన్వయంతో దళిత బంధు లబ్ది దారులను ఎంపిక చేయాలని తెలిపారు. తెలిపారు. జివో.59 అమలులో భాగంగా అర్హులైన లబ్దిదారులకు ప్రభుత్వానికి రుసుము త్వరగా చెల్లించేలా అవగాహన కల్పించాలని, సొంత ఇంటి స్థలం కలిగి ఉండి ఇల్లు నిర్మించేందుకు ప్రభుత్వం గృహలక్ష్మీ పథకం ద్వారా అవకాశం కల్పించడం జరుగుతుందని, ఈ క్రమంలో ఈ నెల 10వ తేదీ వరకు అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించేందుకు తహసిల్దార్, మున్సిపల్ కార్యాలయాలతో పాటు జిల్లా కలెక్టరేట్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రజలందరికీ తెలిసేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు.

## మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్‌ను విజయవంతం చేయాలి

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :

**మొదటి పేజి తరువాయి** నిర్మల్ జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం రోజు మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్‌పై జిల్లా టాస్క్‌ఫోర్స్ కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి బోధకాల వ్యాధిని నిర్మూలించడానికి జిల్లాలో మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. వయస్సును, ఎత్తును బట్టి మూడు రకాలైన డిఈసి ఐవర్ మెక్టిన్ అల్బెండజోల్ మాత్రలను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. 10,11,12 తేదిల్లో బూత్ ఆక్టివిటి, 13 నుంచి 22వ తేది వరకు ఇంటింటికి సందర్శన, 23,24 తేదిలలో మాప్ ఆప్ రౌండ్లు నిర్వ హించ బడుతాయని తెలిపారు. ఈకార్య క్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ధన్‌రాజ్, కార్యక్రమ నిర్వహణ అధికారి డాక్టర్ రాజా రమేష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలపై పరిష్కారానికి బాధితులకు అండగా ఉంటాం

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త :



**మొదటి పేజి తరువాయి :** శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదుల పై వెంటనే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పి కె. సురేస్‌కుమార్ ఐపీఎస్ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజావాణి సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వివిధ సమస్యలపై బాధితుల నుండి వచ్చిన ఆర్జీలను జిల్లా ఎస్పి స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ప్రజా వాణిలో బాధితుల నుండి వచ్చిన ఫిర్యాదులపై ఆయా పోలీస్ స్టేషన్‌ల అధికారులతో మాట్లాడుతూ పోలీసు పరిధిలోని ప్రతీ అంశాన్ని చట్టపరిధిలో పరిష్కరించడంలో బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు ఎస్పి ఆదేశించారు. బాధితులకు ఖచ్చితంగా న్యాయం జరుగుతుందని భరోసా కల్పించాలరు. అలాగే చట్టవ్యతిరేకంగా వ్యవహరిస్తూ శాంతి భద్రతల పరిస్థితులకు భంగం కలిగించేవారి పట్ల మహిళలకు వ్యతిరేకంగా జరిగే నేరాల పట్ల కఠినంగా వ్యవహరించాలని అధికారులకు ఆదేశించారు. సిర్పూర్ (యు) మండలం పాముల వాడకు చెందిన ఆత్రం చందన్ (వికలాంగుడు) ఎలక్ట్రిక్ వాహనం కొరకు దరఖాస్తు సమర్పించగా ఎస్పి సానుకూలంగా స్పందించి త్వరలోనే జిల్లా పోలీస్ శాఖ నుండి ఎలక్ట్రికల్ వాహనం, అందజేస్తామని తెలిపారు.

## రోగ నిరోధక శక్తిని పొందాలంటే తల్లిపాలు పట్టించాల్సిందే


### అమ్మపాలు-అమృతతుల్యం-దివ్య ఔషధం

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

**మొదటి పేజి తరువాయి :** తల్లిపాలు బిడ్డకు అమృతం, దివ్యఔషధంతో సమానం. అన్ని రకాల పోషకాలు తల్లిపాలలో ఉన్నాయి. రోగాల బారినుంచి బిడ్డను రక్షిస్తాయి. తల్లిపాలు తాగిన పిల్లలు బలంగా, తెలివిగా ఉంటారన్నది శాస్త్రీయంగా నిరూపితమైన వాస్తవం. శిశువు సంపూర్ణ ఆరోగ్యంతో, రోగ నిరోధక శక్తిని పొందాలంటే తల్లిపాలు పట్టించాల్సిందే. ఇంతటి విశిష్టత కలిగిన తల్లిపాల ప్రాముఖ్యతను చాటేందుకు ఐసీడీఎస్, పోషణ అభియాన్, వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 1నుంచి 7వరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. గర్భిణులు బాలింతలకు అవగాహన కల్పించనున్నారు.

**-ఆరోగ్య ప్రధాయని, వ్యాధులు దరిచేరవు....**

అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి ఆరునెలల వయస్సు వచ్చేంత వరకు తల్లిపాలు తప్ప మరేం పట్టకూడదు. తల్లి పాలు తేలికగా జీర్ణమవుతాయి. అంతే కాకుండా శుభ్రంగా ఉంటాయి. శ్వాసకోశ, అలర్జీ, ఆస్తమా, చర్మవ్యాధుల నుంచి పిల్లలకు రక్షణ కవచంలా రక్షిస్తాయి. బిడ్డ మానసిక, శారీరక వికాసానికి, దోహదమవుతాయి. అవసరమైన పోషకాలను అందిస్తాయి. రోజులో వీలైనన్ని సార్లు బిడ్డకు తల్లిపాలు ఇవ్వాలి. ఆరు మాసాల తర్వాత నుంచి బిడ్డకు తల్లిపాలతో పాటు సులువుగా జీర్ణమయ్యే అనుబంధ ఆహారం ఇవ్వాలి. రెండేళ్ల వరకు క్రమం తప్పకుండా పాలు పట్టాలి. దీని వల్ల ఎలాంటి వ్యాధులు దరిచేరకుండా బిడ్డ ఎదుగుదల సక్రమంగా ఉంటుంది.



# బీజేపీ కార్యాలయంలో మేరీ మాటి మేరా దేశ్ కార్యక్రమం



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :** నిర్మల్ జిల్లా బీజేపీ కార్యాలయంలో జరిగిన మేరీ మాటి మేరా దేశ్ (నేను పుట్టిన నేల నన్ను కన్నదేశం) కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి మెడిసెమ్మ రాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ ఆజాదికా అమృత్ మహోత్సవం ముగింపు కార్యాక్రమాల ఈనెల 9వ తేది నుంచి 31వ తేది వరకు నిర్వహించాలన్నారు. గ్రామాలలోని అమర వీరుల, స్వాతంత్ర్య సమరయోధులు, సైనికులు కేంద్ర, రాష్ట్ర పోలీసుల పేరుతో శిలా పలకాలు ఏర్పాటుచేయడం, ప్రతీ ఊరి నుంచఇ మట్టి సేకరించి రాష్ట్ర కార్యాలయానికి పంపడం, ఆగష్టు 13,14,15 తేదిల్లో హర్‌ఘర్ తిరంగా అంటే ప్రతీ ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయడం అనే వాటిని ప్రతీ భారతీయుడు ప్రతీ కార్యకర్త తప్పకుండా చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ భూమయ్య, జిల్లా అధికార ప్రతినిధి నరేందర్, బర్కుంట, అసెంబ్లీ కన్వీనర్ నాయుడి మురళీధర్, జిల్లా ఉపాధ్యక్షులు కమల్ నయన్, అలివేలు మంగ, కార్యదర్శులు రాజేందర్, ఓబిసి అధికార ప్రతినిధి అమరవేణి నర్సాగౌడ్, మండల అధ్యక్షులు అర్జున్, శైలేష్, గోవర్ధన్, లింగారెడ్డి, ప్రేమ్ శ్రావణ్, నరేష్, లింగన్నలు పాల్గొన్నారు.

# ప్రజలకు సేవ చేసేందుకే రాజకీయాల్లోకి వస్తున్నా

- వచ్చే ఎన్నికల్లో ముధోల్ నుంచి పోటీచేస్తా
- డాక్టర్ కిరణ్ ఫౌండేషన్ చైర్మెన్ డాక్టర్ కిరణ్



**కుభీర్, ప్రభాతవార్త :** మారుమూల ముధోల్ నియోజకవర్గం అభివృద్దిలో చాలా వెనుకబడి ఉందని, ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో ప్రత్యక్ష రాజకీయాల్లోకి వస్తున్నానని డాక్టర్ కిరణ్ ఫౌండేషన్ చైర్మెన్ డాక్టర్ కిరణ్ కుమార్ స్పష్టం చేశారు. సోమవారం తన సొంత గ్రామమైన కుభీర్ మండలం నిగ్వా గ్రామంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈసమ్మేళనానికి గ్రామస్థుల నుంచి విశేష స్పందన లభించింది. ఎన్నో ఏళ్లుగా తాను సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు చేరువయ్యానని, కరోనా మహమ్మారి సమయంలో అనేక సేవా కార్యక్రమాలు చేశానని గుర్తు చేశారు. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేయడం ఖాయమన్నారు. ఇప్పటికే తనకు ప్రధాన పార్టీల నుంచి ఆహ్వానాలు వచ్చాయని, ఆచితుచి నిర్ణయం తీసుకుంటానని చెప్పారు. అభిమానులు, కార్యకర్తలు అన్నివర్గాల ముఖ్య లీడర్లతో చర్చించి ఏ పార్టీలో చేరాలో త్వరలోనే ప్రకటిస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో తనకు ఆశీర్వదించి, ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలకు ఏ ఆపద వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే తనవంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. కాగా నిగ్వ గ్రామస్థులు డాక్టర్ కిరణ్‌కు పలు సమస్యలు విన్నవించగా పరిష్కరించేలా కృషి చేస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో లీడర్లు దేవిదాస్, ఛ్పాల్గొన్నారు.

# ఘనంగా విద్యార్థులకు జాతీయ చేనేత దినోత్సవ పోటీలు



**నిర్మల్, ప్రభాతవార్త :** ఆగష్టు 7వ తేది జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో సోమవారం రోజు తెలంగాణ రాష్ట్ర గురుకుల పాఠశాల సోఫీనగర్, నిర్మల్ నందు విద్యార్థులకు చేనేత వస్త్రాల ప్రాముఖ్యత, ప్రభుత్వ కృషి అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. జిల్లాలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుంచి 9, 10వ తరగతి విద్యార్థులు దాదాపు 73 మంది చేనేత వస్త్రాల ప్రాముఖ్యత, ప్రభుత్వ కృషి అనే అంశంపై వ్యాసరచన పోటీల్లో పాల్గొనడం జరిగింది. ఈ పోటీలలో ప్రిన్సిపాల్ నీరడి గంగాశంకర్ ప్రారంభించారు. వ్యాసరచన పోటీలను సెక్టోరల్ అధికారి ఎన్. ప్రవీణ్ కుమార్, జిల్లా సైన్స్ అధికారి వినోద్ కుమార్, డిసిఈబి సెక్రటరీ భానుమూర్తిలు నిర్వహించి విజేతలను నిర్ణయించారు. విద్యార్థులు వ్యాసరచన పోటీలకు తీసుకువచ్చిన గైడ్ టీచర్స్‌ను విజేతలుగా జిల్లా విద్యాధికారి డా.ఎ.రవీంధర్‌రెడ్డి అభినందించి ప్రశంసించారు. ఈసందర్భంగా గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు.

## రైతు హక్కుల సాధన సమితి మండల కన్వీనర్‌గా-కానిగంటి లక్ష్మణ్ వర్మ

**జన్నారం, ప్రభాతవర్త** రైతు హక్కుల సాధన సమితి జన్నారం మండల కన్వీనర్‌గా కానుగంటి లక్ష్మణ్ వర్మ నియమితులయ్యారు. తెలంగాణ రైతు హక్కుల సాధన సమితి మండల కో కన్వీనర్‌గా రాష్ట్ర అధ్యక్షులు బాలు యాదవ్, ప్రధాన కార్యదర్శి సింగతి రవి ఆదేశాల మేరకు మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ఇందూరు తిరుపతి జన్నారం మండల కన్వీనర్‌గా కొత్తూరు పల్లి గ్రామానికి చెందిన కానిగంటి లక్ష్మణ్ వర్మ నియమించడం జరిగింది. గత 12 సంవత్సరాల నుండి డ్రిప్ ఇరిగేషన్ ఆర్గానిక్ వ్యవసాయం పై రైతులకు చేస్తున్న సేవలను గుర్తించి రాష్ట్ర అధ్యక్షులు బాలు యాదవ్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు లక్ష్మణ్ వర్మ కృతజ్ఞతలు తెలియజేశారు.

## బోదకాల నిర్మూలన పై అవగాహన

**రామకృష్ణాపూర్, ప్రభాతవార్త** క్యాతనపల్లి పురపాలక సంఘం కార్యాలయంలో సోమవారం మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ బోదకాలు నిర్మూలనకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగామన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మందమర్రి యూపిహెచ్ డాక్టర్ రిసోర్స్ పర్సన్స్‌కి అవగాహన కల్పించారు. మున్సిపల్ కమిషనర్ వెంకటనారాయణ, సానిటరీ ఇంచార్జ్ వసంత్ తదితరులు పాల్గొన్నారు.



నిర్మల్ వార్త

## గద్దర్ చిత్రపటానికి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



**కడెం, ప్రభాతవార్త :** తెలంగాణ స్వరాష్ట్ర సాధనకు ఎనలేని కృషిచేసిన ఉద్యమ గాయకుడు గద్దర్ సేవలు రాష్ట ప్రజలు మరువలేనివని కాంగ్రెస్ పార్టీ కడెం మండల అధ్యక్షులు తుమ్మల మల్లేష్ యాదవ్ అన్నారు. సోమవారం నిర్మల్ జిల్లా కడెం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గద్దర్ మరణం రాష్ట్ర గళానికి తీరనిలోటని అన్నారు. స్వరాష్ట్ర సాధనలో కీలకపాత్ర పోషించిన గద్దర్ పోరాటాలు రాష్ట్ర ప్రజలు మరువరన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వాజిద్ ఖాన్, భూషణం, శేఖ్ రఫిక్, బ్రహ్మచారి, రమేష్, చాంద్‌పాషా, తదితరులు పాల్గొన్నారు.

## సారంగాపూర్‌లో ఖాతాదారుల సేవాకేంద్రం ప్రారంభించిన మేనేజర్ ప్రశాంత్



**సారంగాపూర్, ప్రభాతవార్త :** సారంగాపూర్ మండల కేంద్రంలో ఎస్బిఐ ఖాతాదారుల సేవా కేంద్రాన్ని ఆ బ్యాంకు మేనేజర్ ప్రశాంత్ సోమవారం ప్రారంభించారకు. ఖాతాదారుల సేవా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సబ్ కమిటి జిల్లా కస్టమర్ రిలేషన్ షిప్ ఆఫీసర్ తోట రాజేశ్వర్, బ్యాంక్ సిబ్బంది, ఫీల్డ్ ఆఫీసర్ ప్రశాంత్, క్యాషియర్ వెంకట్ కృష్ణ, క్లర్క్ రాకేష్ గౌడ్, ఈశ్వర్, ఖాతాదారుల సేవా కేంద్రం నిర్వాహకులు ఎనుగంటి చంద్రమోహన్‌గౌడ్, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా మొరం దందా

**ఖానాపూర్, ప్రభాతవార్త :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని చింతలపేట గ్రామ శివారులో మొరం తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. గ్రామస్థులు అధికారులకు ఫిర్యాదు చేయడంతో అటవీశాఖ అధికారులు విచారణ చేపట్టారు. ఈ విషయాన్ని రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు ఎఫ్ఆర్ఓ వినాయక్ పేర్కొన్నారు.



## ఎస్ఐగా ఎంపికైన కోటేశ్వర్‌ను సన్మానించిన ఎమ్మెల్యే

కాగజ్‌నగర్ , ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఎస్ఐ ఫలితాల్లో బెజ్జూర్ మండలం సోమిని గ్రామానికి చెందని పెగడపల్లి కోటేశ్వర్ ఎంపిక కావడంతో సోమవారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కోనేరు చారిటబుల్ ట్రస్టు ద్వారా నిర్వహించిన ఉచిత శిక్షణలో శిక్షణ పొంది ఎస్ఐగా ఉద్యోగం సాధించడం సంతోషకరమని అన్నారు. ఉచిత కోచింగ్ అందించి ఉద్యోగం సాధించేందుకు కృషిచేసిన ఎమ్మెల్యే కోనేరు కోనప్పకు కోటేశ్వర్ ధన్యవాదాలు తెలిపారు. వారి వెంట బెజ్జూర్ మండల బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## కాగజ్‌నగర్‌లో బహుముఖ ప్రజ్ఞశాలి సామల సదాశివ వర్ధంతి

కాగజ్‌నగర్, ప్రభాతవార్త :

కాగజ్‌నగర్ పట్టణంలోని పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో కాగజ్‌నగర్ బస్‌స్టేషన్ ఎదురుగా కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం గ్రహీత, తెలంగాణకు చెందిన తెలుగు, ఉర్దూ రచయిత, హిందుస్తానీ సంగీత పండితుడు, హిందుస్తానీ సంగీతాన్ని తొలిసారిగా తెలుగు పాఠకలోకానికి పరిచయం చేసిన తొలి తెలుగు రచయిత డా.సామల సదాశివ మాస్టర్ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు, కాగజ్‌నగర్ పట్టణ పద్మశాలీ సేవా సంఘం అధ్యక్షులు దాసరి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి కొంగ సంపత్‌లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాగజ్‌నగర్ పట్టణ పద్మశాలీ సేవా సంఘం గౌరవ అధ్యక్షులు కటుకం మధూకర్, బూర సమ్మయ్య, ఉపాధ్యాక్షులు వంగరి రవి కుమార్, పడాల రాజయ్య, గౌరవ సలహాదారులు గడదాసు శంకరయ్య, గాదె వెంకటయ్య, బంక వీరయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ సామల విశ్వేవ్వర్‌రావు, సంయూక్త కార్యదర్శులు దాసరి నారాయణ, కొడం గంగాధరన, ఎక్కలదేవి, వెంకటరాములు, వేముల వెంకటేష్, వార్డు ఇంచార్జిలు సామల తిరుపతి, చిందం అశోక్, కొడం శ్రీనివాస్, బింగి రమేష్, రాపెల్లి కనక రాజు, పద్మశాలీ కుల బాంధువులు పాల్గొన్నారు.

## సామల సదాశివ ఆశయాలను నెరవేర్చాలి

ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :



సాహితి వేత్త సామల సదాశివ మాస్టర్ ఆశయాలను నెరవేర్చాలని పద్మశాలీ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు ఇరుకుల ఆంజనేయులు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పద్మశాలీ భవనలో సదాశివ మాస్టర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సామల సదాశివ్ మాస్టారన పద్మశాలీ బిడ్డగా జన్మించడం మన అదృష్టం అన్నారు. ఆయన రాసిన రచనలు దేశస్థాయిలో గుర్తించబడ్డాయని అలాంటి మహానీయుని స్మరించుకోవడం ప్రతీ ఒక్కరి బాధ్యత అని గుర్తు చేశారు. మహనీయులు చూపిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని పద్మశాలీ భవనంలో వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు గుండా శంకర్, అనుమండ్ల శ్రీకాంత్, శ్రీనివాస్, సంతోష్,చందు, రాజన్న, వేణు,శ్యామ్, మోహన్, సంజీవ్, మధూకర్, అంజయ్, సురేష్, లక్ష్మినారాయణ, ప్రవీణ్, వనం మధుకర్, సత్యనారాయణ, మంగ రాంపల్లి విజయ, పుష్పలత, సునిత, రేవతి, జై గౌరీ తదితరులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మి కొరకు దరఖాస్తుల ఆహ్వానం

కెరమెరి, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అందిస్తున్న గృహలక్ష్మి పథకం కోసం 3 లక్షల రూపాయలు అందిస్తుందని ఎంపీపీ పెందోర్ మోతిరాం అన్నారు. ఈ పథకానికి సంబంధించిన దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం అయిందని కావున అర్హులైన వారు పథకానికి దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో దరఖాస్తులను అందజేయాలని దరఖాస్తు చేసుకోవడానికి ఆగస్టు 10 చివరి తేది అని అన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాన్నారు.

## జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ర్యాలీ

కాగజ్‌నగర్ టౌన్, ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ పట్టణ పద్మశాలీ సేవా సంఘం ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా కాగజ్‌నగర్ బస్‌స్టేషన్ నుండి తెలంగాణ చౌరస్తా వరకు చేనేత వస్త్రాలను ధరించాలని నేతన్నలను కాపాడాలనే నినాదంతో ర్యాలీ కార్యక్రమంలో నిర్వహించినట్లు కాగజ్‌నగర్ పట్టణ పద్మశాలీ సేవా సంఘం అధ్యక్షులు దాసరి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి కొంగ సంపత్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ భారతీయ కళలు ప్రపంచలో ఎంతటి విశిష్ట స్థానాన్ని పొందాయో జగత్విదితమే. అటువంటి కళల్లో వారసత్వంగా విరాజిల్లుతున్నది. సృజనాత్మకమైనది మన చేనేత కళారంగం. అటువంటి చేనేత కోసం నేడు జాతీయ దినోత్సవం నిర్వహించుకోవడం ఎంతో ఆనందకరం. ఈ వేడుకల వేళ దేశంలోని చేనేత కళాకారులందరికి కళాభివందనాలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కళను నమ్ముకున్న వారు మాత్రం ఇంకా అర్ధాకలితోనే జీవనం సాగిస్తుండడం దురదృష్టకరం అని అయినా వెరవక నేత కళను సజీవనంగా నిలుపుతున్నారు. ఈ రంగం మీద ఆధారపడి జీవనం సాగిస్తున్న వారికి అండగా ఉండాలని అన్నారు. ఆచరణాత్మకంగా అడుగు వేయాలని, చేనేత వస్త్రాలు ధరించినప్పుడు కలిగే నిడారంబరత, ప్రశాంతత, లాలిత్యం మనుసును హత్తుకుంటుందని అన్నారు. చేనేత కళాకారులు ఆర్థిక పుష్టితో ఆనందకరమైన జీవితాన్ని గడపాలని కోరుకుంటున్నామని అన్నారు. ఈకార్యక్రమంలో కాగజ్‌నగర్ పట్టణ పద్మశాలీ సేవా సంఘం గౌరవ అధ్యక్షులు కటుకం మధూకర్, బూర సమ్మయ్య, ఉపాధ్యాక్షులు వంగరి రవి కుమార్, పడాల రాజయ్య, గౌరవ సలహాదారులు గడదాసు శంకరయ్య, గాదె వెంకటయ్య, బంక వీరయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ సామల విశ్వేశ్వర్‌రావు, సంయుక్త కార్యదర్శుళు దాసరి నారాయణ, కోడం గాంగాధర్, ఎక్కలదేవి, వెంకటరాములు, వేముల వెంకటేష్, వార్డు ఇంచార్జిలు వాసాల తిరుపతి, చిందం అశోక్, కోడం శ్రీనివాస్, బింగి రమేష్, రాపెల్లి కనకరాజు, పద్మవాలీ కుల బాంధవులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :



విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని ఎంపీపీ మల్లికార్జున్ తెలిపారు. సోమవారం మండలంలోని రౌటసంకెపెల్లి పాఠశాల సందర్శించి అడ్డఘాట్ అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించి అనంతరం హరితహారం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్య పోషకాహారం అందించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకునేలా చూడాలన్నారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా నాటిన మొక్కలు బతికేలా బాధ్యత తీసుకోవాలని స్థానిక అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు కిష్టయ్య, బూసి రమేష్, ఎంపీడీఓ ప్రసాద్, స్కూల్ టీచర్ హేమంత్, గ్రామ సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.

## షీటీం సేవలపై విద్యార్థులకు అవగాహన

కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :

షీటీం సేవలపై మహిళలు, విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని షీటీం ఏఆర్ ఎస్ఐ శ్రీనివాస్ అన్నారు. సోమవారం కాగజ్‌నగర్ మండలంలోని చింతగూడ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో జిల్లా ఎస్పీ కె.సురేష్‌కుమార్, అదనపు ఎస్పి అడ్మిన్ అచ్చేశ్వర్‌రావు ఆదేశాల మేరకు షీటీం అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. మహిళలు, విద్యార్థులు, యువతులు ఎవరైనా హింస, ఈవ్‌టీజింగ్, సైబర్ క్రైమ్‌లకు గురైతే షీటీమ్‌ను సంప్రదించాలని సూచించారు.సైబర్ నేరాలు, సోషన్ మీడియా వేధింపులు, లింగ సమానత్వం, ఇతర వాటి గురించి విద్యార్థులకు వివరించారు. ఏదైనా అత్యవసర సమయంలో డయల్ 100కు కాల్ చేయాలని లేదా సీటీం నెం. 8712670565కు సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షీటీం సభ్యులు రమా, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుధాకర్, ఉపాధ్యాయులు సాంబశివ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.




## ప్రజల జీవనశైలీ విధానము మారాలి

ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :



ప్రజల జీవనశైలీ విధానము మారాలని అడ ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ శిల్ప పేర్కొన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సందీప్ నగర్ పాఠవృాలలో ఆరోగ్య సమస్యలపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. ప్రజల ఆరోగ్య సమస్యలపై అవగాహన లేకపోవడంతోనే మన జీవన శైలీ విధానం ద్వారా బిపి షుగర్ వంటి విద్యార్థులు పెరిగాయన్నారు. ప్రజల జీవనశైలీ విధానం మారాలని, ఫాస్ట్‌ఫుడ్, ఇలువ ఉంచిన పచ్చళ్ల వంటివి తినడం తగ్గించుకోవాలని ప్రతీ రోజు నడక యోగ లాంటివి చేయాలన్నారు. అనంతరం ఇంచార్జి మాస్ మీడియా అధికారి ఎండి రషీద్ మాట్లాడుతూ ఆరోగ్య సిబ్బందితో పాటు అంగన్‌వాడీ, ఆశ వర్కర్లు, ప్రజల జీవనశైలీ విద్యాధుల పట్ల అవగాహన కల్పించాలని , ఆయా గ్రామాల్లో నిర్వహిస్తున్న వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యూకేటర్ ట్రైని లలిత, అలన సిబ్బంది, ఆశా వర్కర్లు, ప్రజలు పాల్గొన్నారు.

## గడ్డిమందు తాగి ఒకరి ఆత్మహత్య

కెరమెరి, ప్రభాతవార్త :



మండలంలోని నాగలగొంది గ్రామానికి చెందిన సిడం రాజు(52) అనే వ్యక్తి ఈనెల 5వ తేదీన గుర్తు తెలియని మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్ఐ విజయ్ కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం... ఈనెల 5న ఉదయాన్నే రాజు మద్యం సేవించి ఇంటికి రావడంతో భార్య బింబాయి ఎప్పుడూ మద్యం తాగుతూ పని పాట లేకుండా ఇంట్లోనే ఉంటావా అని మందలించి వ్యవసాయ పనులు నిమిత్తం పిల్లలతో కలిసి చేనుకు వెళ్లింది. ఆ గ్రామానికి చెందిన సర్పంచ్ మధుకర్ రాజు కొడుకైన దేవ్‌రావు మీ నాన్య గుర్తు తెలియని గడ్డి మందు తాగి వాంతులు చేసుకుంటున్నాడని తెలపడంతో మృతుడి భార్య కొడుకు హుటాహుటిన ఇంటికి చేరుకొని కెరమెరి ఆసుపత్రికి తీసుకువచ్చి ప్రథమ చికిత్స చేయించి మెరుగైన వైద్యం కోసం ఆదిలాబాద్ రీమ్స్ ఆసుపత్రికి తరలించారు. రీమ్స్‌లో చికిత్స పొందుతూ సోమవారం మృతిచెందాడు. మృతుడికి ఇద్దరు కమార్తులు, ఇద్దరు కుమారులు ఉన్నారు. భార్య సిడం భీంబాయి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం

చండూరు రూరల్,7ఆగష్టు,ప్రభాతవార్త:

నక్షబాటను పునరుద్దరించాలంటూ సోమవారం కలెక్టరుకు మాజి ఎంపిటిసి కావలి ఆంజనేయులు వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ సర్వేనెంబర్ 224నుండి సర్వే నెంబర్ 163,164లో ఉడుతులపెల్లి కోటయ్య గూడెం, దుబ్బగూడెం నుండి రేగటి వరకు నల్లగొండ వరకు పోయే బాట గతంలో ఉండేదని, ఇప్పుడు ఇదే నక్ష గుండా బాటను ఏర్పాటు చేసి చేసి రైతులను ఆదు కోవాలని వినతి పత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు. ఇదే సర్వే నెంబర్‌నుండి గతంలోప్రభుత్వ, ప్రైవేట్ బస్సులు నడిచాయని అన్నారు.నక్ష బాటను సర్వేచేయించి రోడ్డును పునరుద్దరించాలని కోరినట్లు ఆయన తెలిపారు. తక్షణమే సంబందిత అధికారులు స్పందించాలని కోరినట్లు తెలిపారు.

ఆదిలాబాద్ వార్త

# అక్రమ చర్చ్ నిర్మాణాన్ని ఆపాలి

**-జిల్లా విశ్వహిందూ పరిషత్ నాయకులు**

**-తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేత**



**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**

తలమడుగు మండలంలోని ఉండం గ్రామ శివారులో మత్తడివాగు ముంపు ప్రాంతంలో అక్రమంగా నిర్మిస్తున్న చర్చ్ నిర్మాణ పనులు ఆపాలని ఆదిలాబాద్ జిల్లా విశ్వహిందూ పరిషత్ శాఖ తలమడుగు మండల తహసీల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. ఈ ముంపుకు గురైన ప్రాంతంలో కొందరూ వ్యక్తులు ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా చర్చ్ నిర్మాణం చేస్తున్నార న్నారు. దీనిని ఆపాలని జిల్లా విశ్వహిందూ పరిషత్ శాఖ పోరాటం చేస్తుందన్నారు. ఇందుకు సంబంధించి తలమడుగు మండల తహసీల్దార్, ఎంపీడీఓ, డీపీఓ, జిల్లా కలెక్టర్‌లకు వినతి పత్రం సమర్పిం చడం జరిగిందని తెలిపారు. ఈకార్య క్రమంలో బొన్ల నారాయణ, జిల్లా అధ్యక్షులు ఎం. గంగాధర్, డి. శారదా, శివకుమార్ పాల్గొన్నారు.

## నూతన తహసీల్దార్‌ను కలిసిన ప్రెస్‌క్లబ్ సభ్యులు



**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**

తలమడుగు మండల కేంద్రానికి నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన రాజ్‌మోహన్‌ను తల మడుగు ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో సోమ వారం జర్నలిస్టులందరూ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షుడు నీలగిరి అశోక్, ప్రధాన కార్యదర్శి శివకృష్ణ, విలేకరులు శ్రీనివాస్, అరవింద్, నరేష్‌లు ఉన్నారు.

## నూతన తహసీల్దార్‌ను కలిసిన జిల్లా రైతు బంధు డైరెక్టర్



**ఆదిలాబాద్,ప్రభాతవార్త:**

బదిలీలో భాగంగా తలమడుగు మండలానికి నూతన తహసీల్దార్ రాజ్ మోహన్ ఇటీవల బాధ్యతలు స్వీకరించారు. సోమవారం ఆదిలా బాద్ జిల్లా రైతు బంధు డైరెక్టర్ కాటిపెల్లి సునీతారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఆమె వెంట మండల నాయకులు ఆశన్న ఉన్నారు.

## ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధికి సహకరించండి

**-ఆర్థిక మంత్రి హరీష్‌రావును కలిసిన బీఆర్‌ఎస్‌వీ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేశ్**



**ఉట్నూర్, ప్రభాతవార్త:**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధికి సహకరించాలని ఆర్థిక మంత్రి హరీష్‌రావును బీఆర్‌ఎస్‌వీ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేశ్ కోరారు. సోమవారం ఉదయం హైదరాబాద్‌లో రాష్ట్ర ఆర్థిక మంత్రి మర్యాదపూర్వకంగా కలిసి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో విద్యాభివృద్ధితో పాటు ఆదివాసీ గిరిజన గ్రామాల్లో మౌలిక సౌకర్యాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో బీఆర్‌ఎస్‌వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు టైగర్ రఘురాం, కోతి విజయ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడాల సతీష్ పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ బోథ్ నియోజక వర్గ ప్రధాన కార్యదర్శిగా బత్తుల రమేశ్



**బోథ్, ప్రభాతవార్త:**

నూతన సొనాల మండల కేంద్రానికి చెందిన బత్తుల రమేశ్‌ని కాంగ్రెస్‌పార్టీకి చేసిన సేవలకు యూత్ కాంగ్రెస్ బోథ్ నియోజక వర్గ ప్రధాన కార్యదర్శిగా సోమవారం యూత్ కాంగ్రెస్ స్టేట్ ఉపాధ్యక్షుడు శివ రాథోడ్, అలాగే యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చరణ్‌గౌడ్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా రమేశ్ మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ కోసం అహర్నిశలు కష్టపడుతూ పార్టీ బలోపేతానికి తోడ్పడతానని తనపై నమ్మకం ఉంచి తనకు పదవి ఇచ్చినందుకు తెలంగాణ స్టేట్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులకు జిల్లా అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు.

## తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం

**కడెం, ప్రభాతవార్త :**

నిర్మల్ జిల్లా కడెం మండలంలోని నచ్చన్ ఎల్లాపూర్ గ్రామంలో తల్లిపాల వారోత్సవాలు స్థానిక అంగన్‌వాడీ టీచర్ ముల లక్ష్మి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలకు, బాలింతలకు కిశోర బాలికలకు తల్లిపాల ప్రాముఖ్యతను వివరించి అవగాహన కల్పించారు. గర్భిణీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోషకాహారం పట్ల వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పంచాయతీ సెక్రటరీ రమాదేవి, ప్రైమరీ స్కూల్ హెడ్ మాస్టర్ ప్రతాప్‌సింగ్, పెత్తర్పు అంగన్‌వాడీ టీచర్ సుమలత, ఆషా వర్కర్ గోదావరి, గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించాలి

**- రమేష్ రాథోడ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి**

**ఖానాపూర్, ప్రభాతవార్త :**

ఖానాపూర్ పట్టణంలో ప్రభుత్వం నిర్మించిన డబుల్‌బెడ్‌రూమ్ పథకంలో అర్హులైన పేదలకు కేటాయించాలని కోరుతూ సోమవారం రోజున ఖానాపూర్ బిజెపి అసెంబ్లీ నేత రమేష్ రాథోడ్ ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా కలెక్టరేట్‌ను బాధితులతో కలిసి ముట్టడించారు. జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డికి ఖానాపూర్ పట్టణ డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపు అవకతవకలపై కూలంకుషంగా రమేష్ రాథోడ్ వివరించారు. కలెక్టర్ వరుణ్‌రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ బాదితులతో మాట్లాడారు. ఈ విషయమై అధికారులతో మాట్లాడి అర్హులకు న్యాయం చేస్తామని హామీనిచ్చారు. డబుల్‌బెడ్ రూమ్‌లు పేదలకు కేటాయించే వరకు ఖానాపూర్ పట్టణ ప్రజలకు అండగా ఉంటానని రమేష్ రాథోడ్ భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ పార్లమెంట్ కన్వీనర్ అయ్యన్నగారి భూమయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి సామ రాజేశ్వర్‌రెడ్డి, అంజుకుమార్‌రెడ్డి, ఖానాపూర్ బీజేపీ పట్టణ అద్యక్షులు నాయిని సంతోష్, ఖానాపూర్‌ఖ మాజీ సర్పంచ్ ఆకుల శ్రీనివాస్ ,మండల ప్రధాన కార్యదర్శి మామిడాల సుధాకర్, ఉపాధ్యక్షులు ఎనుగందుల రవి, బీజేపీ సీనియర్ నాయకులు తోకల బుచ్చన్న, దాదేమల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**-బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సుహాసినిరెడ్డి**

**-విద్యుద్ఘాత బాధితుడికి పరామర్శ**



**బేల, ప్రభాతవార్త:**

గత పదిహేను రోజులుగా కురిసిన భారీ వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోయారని, ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వారిని వెంటనే ఆదుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సుహాసినిరెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని పాఠన్ గ్రామంలో ఆమె పర్యటించారు. ఈసందర్భంగా భారీ వర్షాలతో నష్టపోయిన పంట పొలాలను పరిశీలించారు. ఎకరానికి రైతుకు 20వేలు నష్టపరిహారం ఇవ్వాలన్నారు. ప్రభుత్వం వెంటనే సర్వే చేపట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రైతుబంధు ఫసల్ బీమా పథకాన్ని అమలు చేసుంటే ఇప్పుడు రైతులకు నష్టపరిహారం అంది ఉండేదని అన్నారు. అలాగే ఐదు రోజుల క్రితం గ్రామానికి చెందిన అబ్దుల్ తన్వీర్‌కి చెందిన పశువుల కొట్టం విద్యుద్ఘాతంతో కాలిపోయి నాలుగు పశువులు మృతి చెందడంతో వారిని పరామర్శించి సంఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## గిరిజన గ్రామాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించాలి

**తెలంగాణ ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా నాయకుడు వెట్టి గణేష్**



**ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:**

ఏజెన్సీ ప్రాంతాలలోని మారు మూల గిరిజన గ్రామాలల్లో వర్షా కాలంలో వ్యాప్తి చెందే వ్యాధు లను దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో మెడి కల్ క్యాంపులు నిర్వహించాలని తెలంగాణ ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా నాయకుడు వెట్టి గణేష్ అన్నారు. సోమవారం మండలంలోని పిట్టబొంగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి, డాక్టర్ ప్రతాప్ నాయక్‌కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించి, సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో డాక్టర్ ప్రతాప్, టీఏవీఎస్ నాయకులు శ్రీకాంత్, రాజ్‌కుమార్, పాల్గొన్నారు.

## మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్



**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**

యువకుడిగా చిన్న వయసులోనే గజేంద్రనాయుడు తన సేవా సమితితో ద్వారా సేవా కార్యక్రమాలను చేపట్టి ఈ రోజు మన మధ్య లేకపోవడం తీరని లోటని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. గజేంద్ర నాయుడు జయంతిని పురస్కరించుకొని సోదరుడు గణేష్ నాయుడు ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ బ్లడ్ డొనేషన్ క్యాంపును ప్రారంభించారు. మొదట గజేంద్రనాయుడు చిత్రపటం వద్ద పూలను సమర్పించి వారి సేవలను గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో జోగు మహేందర్, గణేష్ నాయుడు, ప్రవీణ్ నాయుడు, రాకేష్, అశోక్, సందీప్, సృజన్ పాల్గొన్నారు.

# ఆర్టీసీ డిపోలో కార్మికులు,ఉద్యోగుల సంబరాలు

**-స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు**

**జరుపుకున్న ఆర్టీసీ కార్మికులు,ఉద్యోగులు**



**నర్సంపేట, ఆగస్టు 7, ప్రభాతవార్త**

ఎంతో ఉత్కంఠతతో ఎదురు చూసిన గవర్నర్ తమిళసై ఆమోదముద్ర వేసిన ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం చేసిన బిల్లును శాసనసభ ఆమోదించడం పట్ల నర్సంపేట డిపో కార్మికులు, ఉద్యోగులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సోమవారం నర్సంపేట డిపో మేనేజర్ విజయమాధురికి స్వీట్లు తినిపించి ఆమె ద్వారా సీఎం కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఒకరినొకరు స్వీట్లు తినిపించుకుని సంబరాలు జరుపుకున్నారు. తెలంగాణ ప్రభుత్వంలో ఆర్టీసీని కలపాలని ఏండ్ల తరబడి చేస్తున్న ఆర్టీసీ కార్మికుల పోరాటం సీఎం కేసీఆర్‌తో సాధ్యం అయిందని తెలిపారు. ఆర్టీసీ కార్మిక నాయకుడు కేతిరి అశోక్ రెడ్డి తెలిపారు. 43 వేల ఆర్టీసీ కుటుంబాల జీవితాలలో వెలుగు నింపే చారిత్రకమైన నిర్ణయం తీసుకోవడం హర్షనీయమని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్‌కు జీవితాంతం ఋుణపడి ఉంటామని ఈ సందర్భంగా పలువురు ఆర్టీసీ కార్మికులు తమ అభిప్రాయం వ్యక్తం చేశారు. డిపో సూపరింటెం డెంట్ రాజబాబు, కార్మికులు బొమ్మినేని మహేందర్ రెడ్డి, వేముల రవి, తోటకూరి వెంకటేశ్వర్లు, మహిపాల్ రెడ్డి, జీకే స్వామి, ఎస్కే హైమద్, హరిప్రసాద్, సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ వీరారెడ్డి, గ్యారేజ్ సిబ్బంది పాపి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌ఎఫ్‌ఐ విద్యార్థి నాయకులపై దాడిని ఖండించండి




**నర్సంపేట, ఆగస్టు 7, ప్రభాతవార్త**

ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకులపై దాడిని ఖండించండి, అక్రమ ముందస్తు అరెస్టులకు భయపడేది లేదని ఎస్ఎఫ్ఐ నర్సంపేట పట్టణ కార్యదర్శి పైసా గణేష్ అన్నారు. సోమవారం ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా పట్టణంలో అంబేద్కర్ జంక్షన్ వద్ద భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి పైసా గణేష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 10 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు కూడా గత మూడేళ్ల నుండి స్కాలర్షిప్లు ఫీజు రియంబర్స్మెంట్‌లు విడుదల చేయలేదు. అదేవిధంగా అసెంబ్లీలో జరుగుతున్నటువంటి అసెంబ్లీ సమావేశాలలో నూతన విద్యా విధానం 2020 అమలు చేయకూడదని ఛలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం చేపట్టారు. దానిలో భాగంగానే అసెంబ్లీ ముట్టడి చేపడుతుండగా ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకులపై పోలీసులు అత్యాత్సాహంతో దాడి చేసి వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించడం జరిగింది. అదేవిధంగా ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకులను ముంస్తు అరెస్టులు చేశారు. ప్రభుత్వ పాఠశాలలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించాలని అదేవిధంగా ఫీజుల నియంత్రణ చట్టం తేవాలని ఇన్ని సమస్యలపై ఛలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం చేపడుతుంటే దౌర్జన్యంగా ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకులపై దాడి చేయడం మరియు అక్రమంగా ముందస్తు అరెస్టు చేయడం సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నర్సంపేట పట్టణ అధ్యక్షులు మోహన్, ఎస్ఎఫ్ఐ నాయకులు రాజు, తరుణ్, నితిన్, వంశీ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో క్రీడలకు అధిక ప్రాధాన్యత

**- కూడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్‌యాదవ్**



**ప్రభాతవార్త- హన్మకొండ:**

తెలంగాణలో క్రీడలకు అధిక ప్రాధాన్యం కూడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్‌యాదవ్ అన్నారు. తెలంగాణలో క్రీడలకు అధిక ప్రాధానం, గ్రామస్థాయి నుంచి క్రీడాకారుల ప్రోత్సాహానికి గ్రామాల్లో క్రీడా మైదానాల ఏర్పాటు, విద్యార్థుల్లో క్రీడలు మానసిక వికాసానికి దోహదపడుతాయని, క్రీడల్లో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించి తెలంగాణకు పేరు తీసుకురావాలి. క్రీడాకారులకు ప్రోత్సాహం అందించడంతో తెలంగాణ ప్రభుత్వం ఎప్పుడు ముందుంటుంది. హనుమకొండలోని జీఎన్ఎస్ స్టేడియంలో నిర్వహించిన సోమవారం తెలంగాణ స్టేట్ లెవల్ సెకండ్ జావలిస్త్రో 100 మీటర్స్ 400 మీటర్స్ అథ్లెటిక్ ఛాంపియన్షిప్ మీట్ కార్యక్రమంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సారంగపాణి, యుగేందర్‌రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, చంద్రమోహన్‌గౌడ్, మహీదర్, సమ్మయ్య, మనోజ్, కోచ్‌లు క్రీడాకారులు పాల్గొన్నారు.

## గత ఎన్నికల హామీలను అమలు చేయాలి

**-ఎంసిపిఐ(యు) నాయకులు అరుణ్ నాయక్ డిమాండ్**



**రాయపర్తి, ఆగస్టు 7, ప్రభాతవార్త**

బిఆర్ఎస్ ప్రభుత్వం గత ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఎంసిపిఐ(యు), తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక నాయకులు గుగులోతు అరుణ్ నాయక్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని తహసీల్ధార్ కార్యాలయంలో తహసీల్ధార్ శ్రీనివాస్‌కు సమస్యలతో కూడిన వినతిప్రతాన్ని అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాడి 9 సంవత్సరాలు పూర్తి అయిన తెలంగాణ సమాజం ఆశించిన విధంగా సమస్యలు పరిష్కారం కాలేదు అన్నారు. గత ఎన్నికల సందర్భంగా బిఆర్ఎస్ కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన అనేక హామీలు సైతం అమలుకు నోచుకోకపోవడం శోచనీయం అన్నారు. ఈ క్రమంలో వివిధ తరగతుల ప్రజానీకం పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలు, తగ్గిన ఉపాధి అందుబాటులో లేని విద్య, వైద్యాలతో అనేక అవస్థలు పడుతున్నారని, ఆందోళన వ్యక్తం చేశారు. దీనికి తోడు ప్రకృతి సైతం అధిక వర్షాలతో ఇబ్బందులు గురి చేస్తున్నది. ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేసి తెలంగాణ ప్రజానీకాన్ని ఆదుకోవాలని అన్నారు. ఎన్నికలు హామీలను అమలు చేయని పక్షంలో రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు ప్రజలు తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మంద రవి, సుల్తాన్ సారయ్య, తానికొండ రంగారావు, బాదావత్ సురేష్, ఉడుత గణేష్, సాంబరాజు, మంద బాబు, ఉడుత అశోక్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గ్రామ అధ్యక్షునిపై హత్యాయత్నం



**చెన్నారావుపేట, ఆగస్టు 7, ప్రభాతవార్త**

కాంగ్రెస్ అధ్యక్షునిపై హత్యాయత్నం జరిగిన సంఘటన మండలంలోని ఎల్లాయిగూడెం గ్రామంలో సోమవారం నెలకొంది. స్థానికులు బాదితుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన చిప్ప ఈశ్వర్‌కు ఇదే గ్రామానికి చెందిన కర్రె రవికి మధ్య ఆర్థిక లావాదేవీలు ఉన్నాయన్నారు. దీనిపై ఈ నెల 6న పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీ చేశారన్నారు. ఇందులో కాంగ్రెస్ గ్రామ పార్టీ అద్యక్షులు జినుకల కనుకమల్లు ఈశ్వర్ తరుపున పంచాయతీ పెద్దగా వ్యవహరించారన్నారు. ఈ క్రమంలో కర్రె రవి అనే వ్యక్తిపై పంచాయతీ చేసేవాడివా అంటు మనసులో పెట్టుకున్నాడన్నారు. ఇంతేగాక గతంలో సైతం కర్రె రవి, కనకమల్లుల మధ్యలో పలు గొడవలు జరిగాయన్నారు. గతంలో ప్రభుత్వం ఇచ్చిన ఇండ్ల స్థలాల విషయంలో సైతం గొడవలు జరిగాయన్నారు. ఈ క్రమంలో పాత గొడవలు పంచాయతీ వ్యవహారం బట్టి వాటిలో కర్రె రవి ఆదివారం అర్ధరాత్రి ఇంటి మీదకు వెళ్లి దాడికి పాల్పడ్డారన్నారు. ఈ దాడిలో కనకమల్లుతో పాటు అతని భార్యకు గాయాలయ్యాయన్నారు. కాగా బాదితులు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ మహేందర్ తెలిపారు.

## గత ఎన్నికల హామీలను తక్షణమే అమలు చేయాలి



**నర్సంపేట ఆగస్టు 7, ప్రభాతవార్త**

గత ఎన్నికల హామీలను తక్షణమే అమలు చేయాలని నర్సంపేట తాసీల్ధార్ కార్యాలయం ముందు ఎం సిపిఐ(యు) ప్రజా సంఘాలు ఆందోళన చేశారు. సోమవారం నర్సంపేట తాసీల్ధార్ కార్యాలయం ముందు సిపిఐ, తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తాసీల్ధార్ కార్యాలయ సిబ్బందికి అందజేశారు. అనంతరం ఏం సిపిఐ(యు) నర్సంపేట డివిజన్ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, ఏసిపిఐయు జిల్లా అధ్యక్షులు ఎండి మాశుక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాడి 9 సంవత్సరాలు పూర్తి అయిన తెలంగాణ సమాజం ఆశించిన విదంగా సమస్యలు పరిష్కరం కాలేదని అన్నారు. కార్యక్రమంలో ఏఐసిటియు జిల్లా అధ్యక్షులు ఎండి మాసుక్, ఏఐఎఫ్డిఎస్ వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి మార్త నాగరాజు, విద్యార్థి సంఘం గర్ల్స్ కన్వీనర్ గణిపాక బిందు, రైతు సంఘం జిల్లా నాయకులు కేశెట్టి సదానందం, కలకోట్ల యాదగిరి, మహిళా సంఘం నాయకురాలు అరుణ, పద్మ, సాయి తదితరులు పాల్గొన్నారు.

## విద్యాలయాల్లో విద్యార్థి సంఘాలను రానివ్వద్దంటూ ఆదేశాలను వెనక్కి తీసుకోవాలి

**ప్రభాతవార్త- హన్మకొండ:**

ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో, సంక్షేమ హాస్టళ్లలోకి విద్యార్థి సంఘాలు, మీడీయాని రానివ్వద్దంటూ ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను వెంటనే వెనక్కి తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి కసరబోయిన రవితేజ, జిల్లా సమితి సభ్యులు రాజుగౌడ్, బాను పాల్గొన్నారు.



# కమీషన్లకు కక్కుర్తిపడే నాయకులు ప్రతిపక్ష నాయకులు

**ఖానాపురం, ఆగస్టు 7, ప్రభాతవార్త**

నిజకవర్గాన్ని అభివృద్ధి చేయాలన్న ఆలోచన పక్కనపెట్టి కమీషన్లు ఇస్తేనే పనిచేసేవిధంగా ప్రతిపక్ష నాయకులు ఉండేవారని అందుకు భిన్నంగా నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పెట్టుకొని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అభివృద్ధి చేస్తున్నాడని ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామినాయక్, టిఆర్ఎస్ మండల పార్టీ అద్యక్షులు మహాలక్ష్మి వెంకటరామనర్సయ్యలు అన్నారు. మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాలలో సీఎం కేసిఆర్ అసెంబ్లీ సాక్షిగా పాఖాల సరస్సులోకి గోదారి జలాలు రావడానికి పెద్ది సుదర్శన్‌రెడ్డి ఎనలేని కృషి చేశాడని ఒక పక్క సీఎం అంటుంటే ప్రతిపక్ష నాయకులు మాత్రం ఇది కనబడటం లేదని అన్నారు. పాఖాలకు గోదావరి జలాలు రావడంతో ఈ ప్రాంత రైతులు రెండు పంటలకు సరిపడా నీళ్లు అందుతాయని అన్నారు. పాఖాలకు గోదారి జలాలు తరళిస్తే పెద్ది కాళ్లు కడుగుతామని ప్రకటన చేసిన నాయకులు ఎటుపోయారని ప్రశ్నించారు. రాజకీయాల లబ్ధికోసం ఎన్నో ఏండ్లుశాసన సభ్యులుగా ఉన్నా నాయకులు మాత్రం ఇచ్చిన హామీలను ఎన్ని నెరవేర్చారో ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు. పాఖాల సరస్సుకు గోదారి జలాల తరళింపు కోసం 36 కోట్ల అతి తక్కువ నిధులతో ప్రాజెక్టును పూర్తి చేసి పలువురి ప్రశంస అందుకున్న నాయకుడు పెద్దిసుదర్శన్‌రెడ్డి అన్నారు. ఒక్కసారి గెలిచిన ఎమ్మెల్యే అయినప్పటికి ఈ ప్రాంత అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ఎంతో కృషి చేస్తున్న వ్యక్తి మన ఎమ్మెల్యే అన్నారు. రానున్న ఎన్నికల్లో కూడా పెద్ది సుదర్శన్‌రెడ్డి గెలుపు ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ మండల కన్వీనర్ వెంకటరెడ్డి, రైతుబంధు జిల్లా కమిటి సభ్యులు బొప్పిడి పూర్ణ, సర్పంచ్‌లు ప్రవీణ్, ఐలయ్య, దాసరి రమేష్, ఉపేందర్‌రెడ్డి, మౌలాన, సుధాకర్, బూక్య వెంకన్నతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు అవస్థలు పడుతున్న పట్టించుకోరా..?

### - కమీషన్‌లపై ఉన్న శ్రద్ధ రోడ్డు విస్తరణపై లేదా ?

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

నిర్మల్ జిల్లా కేంద్రంలోని పాత పట్టణంలో రహదారులపై గుంతలు పడి ప్రజలు అవస్థలు పడుతున్నా పాలకులు పట్టించుకోవడం లేదని కాంగ్రెస్ నేత కూచాడి శ్రీహరిరావు మండిపడ్డారు. స్థానిక హెడ్ పోస్టాఫీసు నుంచి బంగల్‌పేట్ వరకు గుంతలమయమైన రహదారిని నాయకులు సోమవారం పరిశీలించారు. గుంతలను మట్టితో పూడ్చి పూలను చల్లి వినూత్నంగా నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సామాన్య, మధ్య తరగతి ప్రజల ఇండ్లను నేలమట్టం చేసి మున్సిపల్ పాలకవర్గం రోడ్డు విస్తరణ పనులు చేపట్టి మూడేళ్లు గడుస్తున్నా



ఇప్పటి వరకు పనులు పూర్తి చేయకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. రోడ్డంతా అడుగు అడుగుకు ఒక గుంత ఏర్పడిందని, కేవలం తాత్కాలిక మరమ్మత్తులు చేపడుతూ చేతులు దులుపు కుంటు న్నారని మండిపడ్డారు. గర్భిణీలు, బాలింతలు, వృద్ధులు పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు ఈ రోడ్డుపై ప్రయాణించాలంటే అవస్థలు పడుతున్నారని అనానరు. మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి కమీషన్లపై ఉన్న శ్రద్ధ అభివృద్ధిపై లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంతల రోడ్లతో ప్రజలు నరకయాతన పడుతున్నారని, వెంటనే రోడ్డు పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కాలనీలో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసు కున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తే చేసే పనులను వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అర్జుమన్ అలీ, ఎంబడి రాజేశ్వర్, పోడెల్లి గణేష్, అజహర్, చిన్ను, అతిక్ అహ్మద్, వాజిద్ అహ్మద్, మతిన్, సబాకలీం, మజహర్ అలీ, మోహిన్, ఖీసర్, సురేష్, ప్రశాంత్, అజహరుద్దీన్, రాతోడ్ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## భద్రత పై అవగాహన కార్యక్రమం

నస్పూర్, ప్రభాతవార్త



శ్రీరాంపూర్ ఏరియాలో ఆర్కే-6 గని పై వ్యక్తిగత భద్రత పై సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బెల్లంపల్లి రీజియన్ జియం(రక్షణ) కె.హరి నారాయణ గుప్తా ముఖ్య అతిథిగా పాల్గొని అవగాహన కల్పించారు. 'నా భద్రత-నా బాధ్యత, నా భద్రతే- నా కుటుంబ భద్రత' అనే నినాదంతో రక్షణ పై ప్రత్యేక దృష్టి సారించి విధులు నిర్వర్తించాలని అన్నారు. ప్రతి ఒక్కరు ఏ(యాటిట్యూడ్), బి(బి హేవియర్), సి(కల్చర్), డి(డిసిప్లేన్) సేఫ్టీ కల్చర్ తీసుకోవాల్సిన రక్షణ చర్యల పై ఉద్యోగులందరికి అవగాహన ఉండాలని ఆయన పేర్కొన్నారు. నిర్లక్ష్యంతో కాకుండా నైపుణ్యతో తమ బాధ్యతలను పూర్తి చేయాలని సూచించారు. పనుల్లో తొందరపాటుకు అవకాశం ఇవ్వకూడదని అన్నారు. మానవత తప్పిదాలతో ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. రక్షణ అనేది ఇంటి నుంచే మొదలవ్వాలని, శిరస్త్రాణం ధరించి విధులకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్కే-5,6 గ్రూప్ ఏజెంట్ ఎ.వి.రెడ్డి, ఎస్ఓఎం, ఎస్.ఎం.టి.సి(బి.పి.ఎ రీజియన్) విజయ్ కుమార్, ఎస్.ఓ.ఎం ఇ.తిరుపతి, గ్రూప్ ఇంజనీర్ బి.వీరన్న, రక్షణాధికారి కె.శ్రీనివాస్, సంక్షేమాధికారి కె.సునీల్ కుమార్. పిట్ ఇంజనీర్ అందె శ్యామ్, ఇంజనీర్ ఆర్.మహేష్, వెంటిలేషన్ ఆఫీసర్ ఆర్.రామ్ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### -డాక్టర్ నయనతా
### -అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు

జైనథ్, ప్రభాతవార్త:



ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ నయనతా అన్నారు.జైనథ్ గ్రామంలో అంగన్‌వాడీ సెంటర్‌లో తల్లిపాల వారోత్సవాలను జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో డాక్టరన నయనతా పాల్గొని పిల్లల ఆరోగ్యల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని తల్లులకు చెప్పారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దుమాల దేవన్న, ఎంపీటీసీ సుదర్శన్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శృతి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నయనతా, హెల్త్ సూపర్‌వైజర్ సుశీల, ఏఎన్ఎంలు గంగమణి, గంగాదేవి, అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు స్వప్న, పొచ్చక్క, పద్మావతి, సంగీత, నర్సమ్మ, సునంద, గర్భిణులు పాల్గొన్నారు.

## టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డితో డా.కిరణ్ భేటీ

కుభీర్, ప్రభాతవార్త :



టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డితో ముధోల్ నియోజకవర్గ డాక్టర్ కిరణ్ ఫౌండేషణ్ చైర్మెన్ డాక్టర్ కిరణ్ కుమార్ ఆదివారం హైదరాబాద్‌లో బేటీ అయ్యారు. నిర్మల్ కాంగ్రెస్ నేత శ్రీహరిరావుతో కలిసి సమావేశమయ్యారు. కుభీర్ మండలం నిగ్వా గ్రామానికి చెందిన కిరణ్ తన ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత కొంతకాలంగా ముధోల్ నియోజకవర్గంలో వస్త్రృతంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నారు. కాంగ్రెస్‌లో వచ్చే ఎన్నికల్లో బీసీలకే మొదటి ప్రాధాన్యత ఇస్తామని వస్తున్న వార్తల నేపథ్యంలో డాక్టర్ కిరణ్ ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాలని నిర్ణయించుకున్నారు. కాంగ్రెస్‌లో చేరి పార్టీ పటిష్టతకు పాటు పడాలని చీఫ్ రేవంత్‌రెడ్డి సూచించినట్లు డా.కిరణ్ కుమార్ తెలిపారు. త్వరలోనే తుది నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో ముధోల్ ప్రజలు అవకాశమిస్తే పోటీ చేసేందుకు సిద్దంగా ఉన్నానని తెలిపారు. ఆయన వెంట పలువురు లీడర్లు ఉన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారానికి పటిష్ట చర్యలు

### - డీడీ దిలీప్‌కుమార్
### - గిరిజనుల నుంచి అర్జీలను స్వీకరణ


ఉట్నూర్, ప్రభాతవార్త:



గిరిజన ప్రజల సమస్యల పరిష్కారానికి పటిష్ట చర్యలు తీసుకోవాలని డీడీ దిలీప్‌కుమార్ అన్నారు. సోమవారం ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన గిరిజన ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలంటూ అర్జీలను సమర్పించారు. జైనూర్ మండలం కొలంగూడ గ్రామస్తులు తమకు నివాస గృహాలను మంజూరు చేయాలని,ఉట్నూర్ మండలం పాత ఉట్నూర్ గ్రామానికి చెందిన లలిత తనకు ఆశ్రమ పాఠశాలలో ఉద్యోగం ఇప్పించాలని, బోథ్ మండలం సంఫ్వీ గ్రామానికి చెందిన రాజేష్ సాగు భూమి పట్టా మంజూరు చేయాలని దరఖాస్తులు సమర్పించారు. సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఏపీఓ కనక భీంరావు, ఏడీ ఎంహెచ్ఓ కుమ్రబాబు, ఏఓ రాంబాబు, ఏపీఓ పీవీటీజీ ఆత్రం భాస్కర్, పీహెచ్ఓ సందీప్, జేడీఎం నాగభూషణం పాల్గొన్నారు.

## గద్దర్ మరణం యావత్ సమాజానికి తీరని లోటు

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



ప్రజా యుద్ధనౌక విప్లవ కారుడు గద్దర్ మరణం యావత్ సమాజానికి తీరని లోటని భీం ఆర్మీ ఖానాపూర్ నియోజక వర్గ అధ్యక్షుడు పరత్యాగ్ దత్త, అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు సోన్ కాంబ్లే మనోహర్ అన్నారు. సోమ వారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. గద్దర్ కుటుంబ సభ్యులకు ఇంద్రవెల్లి మండల తరుపున ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు వాఘ్మారే కాంరాజ్, భీం ఆర్మీ మండల అధ్యక్షుడు సూర్యవంశీ ఉత్తం, మాజీ ఎంపీటీసీ భవాలే సత్యానంద్, వార్డు సభ్యులు తికాటే నాగరాజ్, మాజీ భారతీయ బౌద్ధ మహాసభ మండల అధ్యక్షుడు సావంత్ లహుదాస్, ఆర్పీఐ పార్టీ మండల అధ్యక్షుడు సోన్ కాంబ్లే బాబా సాహెబ్, మాజీ ఉప సర్పంచ్ మస్కే రాజవర్ధన్, దళిత సంఘం పెద్దలు కాంబ్లే ఉత్తం, నాయకులు ఆచార్య దత్త, కాంబ్లే విక్రమ్ పాల్గొన్నారు.

## గృహలక్ష్మీ దరఖాస్తుల స్వీకరణ

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహలక్ష్మీ పథకం ద్వారా సొంత నివాస స్థలం కలిగి ఉండి ఇల్లు లేని నిరుపేద వారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు నిర్మించేందుకు మహిళల పేరిట 3లక్షల రూపాయల సబ్సిడీ ఇచ్చుటకు పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ నెల తేదీ 7 నుండి 10 వరకు మూడు రోజులు క్యాతనపల్లి పురపాలక సంఘం కార్యాలయంలో దరఖాస్తుల కోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసినట్టుగా మున్సిపల్ కమిషనర్ వెంకట్ నారాయణ తెలిపారు. ఈ దరఖాస్తుకి ముఖ్యంగా కావాల్సిన అర్హతలు మహిళ పేరిట దరఖాస్తు, ఆహార భద్రత కార్డు, అలాగే గృహ నిర్మాణం కోసం భూమి కాగితాలు, ఆధార్ కార్డు, గుర్తింపు కార్డు మిగతా వివరాల కొరకు సంప్రదించాల్సిన నెంబర్లు మేనేజర్ నాగరాజు 9121283461, ఆలం మధు, వార్డు ఆఫీసర్ 7981271437.

## వైద్య సిబ్బంది నిర్లక్ష్యంతో పసి కందు మృతి

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



మండలంలోని పిట్టబొంగరం వైద్య సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ఓ పసికందు మృతి చెందిన ఘటన జెండాగూడ గ్రామంలో ఆలస్యంగా వెలుగు చూసింది. కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని వడ్‌గావ్ గ్రామ పంచాయతీ పరిధిలోని జెండాగూడ గ్రామంలోని సెడ్మకి ఆనసూయ కృష్ణ దంపతులు మొదటి కన్పుకు ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రిలో ఓ పండంటి బాబును జన్మనిచ్చారన్నారు. ఆ బాబు మొదటి రోజు ఆరోగ్యంగా ఉండి మరోసటి రోజు ఆస్పత్రిలో మరణించాడని తెలిపారు. తమ బాబు మరణానికి పిట్టబొంగరం వైద్య సిబ్బంది నిర్లక్ష్యమే కారణమని కుటుంబీకులు ఆరోపిస్తున్నారు. పిట్టబొంగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో సూపర్‌వైజర్‌గా విధులు నిర్వర్తిస్తున్న ఏఎన్ఎం గర్భిణీ చట్ల చాలా నిర్లక్ష్యం వహిస్తున్నారని పేర్కొన్నారు. గర్భిణీలకు నెలకొకసారి పరీక్షలు చేయాల్సి ఉండగా ఎటువంటి పరీక్షలు చేయకుండా సమాచారం ఇవ్వకుండా రికార్డులు సైతం తప్పుగా నమోదు చేస్తున్నారని, తద్వారా ప్రభుత్వం తరపున రావాల్సిన ఆర్థిక సాయం రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మారుమూల గ్రామం కావడంతో ఆమె పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని గ్రామ వాసులు వాపోతున్నారు. గర్భిణులకు ఒక్కసారి పరీక్షలు నిర్వహిస్తే రికార్డులో మాత్రం అన్ని నెలలు నిర్వహించినట్లు నమోదు చేసి ఉన్నట్లు బాధితులు తెలిపారు. నెలవారీగా పరీక్షలు నిర్వహించి ఉంటే తన బాబు బతికే వాడని తల్లి రోదిస్తూ వెల్లడించింది.

